నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ఆదివారం, జనవరి 12 2025 పేజీలు 8
గుంటూరు పల్నాడు

# బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- బిసి, చేనేత జౌళి శాఖ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ .సవిత వెల్లడి
- ఘనంగా రాష్ట్రస్థాయి వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు
- బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన ఓబన్న

**రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయటంతో పాటు వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ధ్యేయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ తో కృషి చేస్తున్నారని రాష్ట్ర వెనుక బడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు.**

**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

శనివారం స్థానిక శ్రీనివారావుతోటలోని ఏ కన్వేక్షన్ హాలులో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధులు వడ్డే ఓబన్న రాష్ట్ర స్థాయి జయంతోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కమిషనర్ డా. ఎ మల్లిఖార్జున, శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, శాసనసభ్యులు గల్లా మాధవి,





కన్నా లక్ష్మీ నారాయణ, ఎండీ నసీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు, రాష్ట్ర గౌడ కార్పోరేషన్ చైర్మన్ గురు మూర్తి, వడ్డేర, వెనుకబడిన తరగతుల సంఘాల నాయకులతో కలసి పాల్గొన్నారు . జయంతోత్సవ సభను మంత్రి ఎస్ సవిత జ్యోతివెలిగించి ప్రారంభించి, వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరంలో బడుగు బలహీన వర్గాల హక్కుల రక్షణకు బ్రిటిష్ పాలనకు

మిగతా 3 లో...

# మినీ గోకులాలతో రైతులకు ఆర్థిక భరోసా

**రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**




**గుంటూరు జిల్లా నేటిదినపత్రిక సూర్య బ్యూరో**

తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండలం, అత్తోట గ్రామంలో శనివారం నూతనంగా నిర్మించిన మినీ గోకులం షెడ్లనుమంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా

మిగతా 3 లో...

# రోగులు ఫుల్ – వైద్యుల నిల్

- బొల్లాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యం
- సిబ్బంది లేక ఇబ్బంది పడుతున్న రోగులు



**బొల్లాపల్లి మేజర్ న్యూస్**

**బొల్లాపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం అనారోగ్యంతో కునారిల్లుతోంది. సిబ్బంది లేక రోగులు ఇక్కట్ల పాలవుతున్నారు. కనీసం ఈ వైద్యశాలలో ప్రాథమిక చికిత్స చేసేవారు కూడా కరువయ్యారు. ఈ మండలంలో బాగా వెనుకబడిన గ్రామాలు ఎక్కువగా ఉన్నాయి. మారుమూల గ్రామాల నుంచి వైద్యం కోసం ఇక్కడికి వస్తే ఉన్న కొద్ది ప్రాణం కూడా పోయే పరిస్థితి ఏర్పడిందని రోగులు వాపోతున్నారు. మారుమూల గ్రామం నుంచి ఉదయం ఎనిమిది గంటలకు హాస్పిటల్ కి వచ్చి 12 గంటల వరకు గర్భిణీ స్త్రీలు, వృద్ధులు హాస్పటల్ వద్ద నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉన్నతాధికారు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది......**

బొల్లాపల్లి మండలం బొల్లాపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, వైద్య సిబ్బంది లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు. మారుమూల ప్రాంతమైన బొల్లాపల్లి మండలంలో

మిగతా 3 లో...

## మినీ గోశాలను ప్రారంభించిన కుర్రి శివారెడ్డి



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం లోని మండది గ్రామం నందు, పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మినీ గోశాలను రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి ప్రారంభించారు. గోశాల నిర్మాణానికి 2.3 లక్షల వ్యయం కాగా అందులో 90 శాతం రాయితీని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతు గన్నారపు గాలయ్య ఖాతాలో నేరుగా జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురజాల ఏపీడి కొండ మల్లికార్జునరావు, వెల్దుర్తి మండల ఎంపీడీవో ప్రసాద్ రావు, టిడిపి మండల టిడిపి అధ్యక్షులు పులుసు శివారెడ్డి, టిడిపి మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల పాపిరెడ్డి, అంకి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మినీ గోశాలను ప్రారంభించిన దుర్గి మండల ఎం పిపి



**దుర్గి, మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా, దుర్గిమండలంలోని పలు గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా దుర్గి గ్రామములో నిర్మించిన మినీ గోశాలను మండల ఎం పి పి సునీత సాయి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క గోశాల నిర్మాణానికి వ్యయం 2.3 లక్షలు కాగా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 90 శాతం రాయితీని నేరుగా రైతు ఖాతాలో జమచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏచూరి సునీత సాయి శంకర్, ఏ పి ఓ వెంకటేశ్వర్లు, జనసేన ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పులి హరి, టీడీపీ మండల అధ్యక్షుడు జానకి రామయ్య, జనసేన మండల అధ్యక్షుడు తోటకూర శ్రీనివాసరావు, పలువురు ఎన్డీఏ కూటమి సభ్యులు పాల్గొన్నారు.

## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### - రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

కోడి పందాలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. ముఖ్యంగా యువత కోడి పందాలు, జూదంతో పాటు నిషేధిత ఆటలకు దూరంగా ఉండాలని సూచించారు. నిర్మానుష ప్రదేశాలలో నిషేధిత ఆటలు నిర్వహించకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పండుగ సందర్భంగా అతిగా మద్యం సేవించి అల్లరి సృష్టించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంక్రాంతి సెలవులకు విహార యాత్రలకు వెళ్లేవారు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# రైతాంగ సమస్యలపై ఈనెల 17న ధర్నా

## ఏపీ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్నా శివ శంకరరావు

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన విజయ వాడ ధర్నా చౌక్ లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివశంకరరావు పిలుపునిచ్చారు. శనివారం ఎంటిఎంసీ పరిధిలోని ఉండవల్లి ప్రజా సంఘాల కార్యాలయంలో సంఘం నాయకులు గణేష్ అధ్యక్షతన రాజధాని రైతుల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శివ శంకరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతన్నకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. ఖరీఫ్ ముగిసి రబీ సగం కాలం దాటినా కూడా పెట్టుబడి సాయం ఇంతవరకు రైతుల ఖాతాలలో జమ కాలేదన్నారు. అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ. 20 వేలను రైతుల ఖాతాలలో వెంటనే జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉచిత పంటల భీమా ప్రీమియాన్ని రైతులే చెల్లించాలని జీవో జారీ చేశారని, అయితే ఆ బీమాను ప్రభుత్వమే చెల్లించాలన్నారు. రైతులపై అదనపు భారం వేసే విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవడంతో పాటు ప్రజల పై భారాలు మోపే ట్రూ అప్ చార్జీలను ఎత్తివేయాలన్నారు. తెనాలి డెల్టా ప్రాంతంలో కాలువల ఆధునీకరణ పనులను వెంటనే చేపట్టాలని, పాడి రైతులకు ఐదు రూపాయల బోనస్ ఇవ్వా లని తదితర డిమాండ్స్ తో ఈనెల 17వ తేదీన ఉదయం 10 గంటలకు విజయ వాడ ధర్నా చౌక్‌లో జరిగే ధర్నాలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రైతు సంఘం రాజధాని అధ్యక్షులు కొర్రపోలు ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ రాజధానిలో భూములు ఇచ్చిన రైతులకు పెండింగ్ కౌలు నగదును వెంటనే వారి ఖాతాలలో జమ చేయాలన్నారు.



భూములు ఇచ్చిన రైతుల ఫ్లాట్స్ ను వెంటనే అభివృద్ధి పరచాలని, ల్యాండ్ పూలింగ్ ప్యాకేజీ పెంచాలని అన్నారు. రైతులు, ప్లాట్ల యజమానులతో అధికారులు సంప్రదింపులు జరపాలని, రాజధాని రైతులకు బ్యాంకుల్లో రుణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాజధాని నాయకులు టీ భక్కిరెడ్డి, పి వీరాస్వామి, వీర్లంకయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

## జీవనశైలి మార్పుతో మంచి ఆరోగ్యం



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామం లాంటి శారీరక శ్రమ వంటి జీవన శైలిని అలవర్చుకుంటే మంచి ఆరోగ్యం పొందవచ్చునని విద్యార్థి సంక్షేమ విభాగం అసోసియేట్ డీన్ డాక్టర్ రవీంద్ర నాథ్ అన్నారు. శనివారం నాడు వర్సిటీలోని ఇండోర్ స్టేడియంలో యూత్ రెడ్ క్రాస్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. నిర్ణీత సమయంలో ఆహారం, నిద్ర, వ్యాయామం, మానసిక ప్రశాంతతకు యోగా వంటివి అలవరుచుకోవాలని సూచించారు. ప్రముఖ కిడ్నీ వ్యాది వైద్య నిపుణులు డాక్టర్ జగన్ మోహన్ వేములపల్లి ఎం.సిహెచ్, యుఎస్ఎ ఈ వైద్య శిబిరంలో పాల్గొని కెఎల్ వర్సిటీ ఉద్యోగులకు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పార్థసారధి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, సలహాదారు డాక్టర్ హబీబుల్లాఖాన్, యూత్ రెడ్ క్రాస్ ప్రొఫెసర్ ఇంచార్జి సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ పార్క్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నిక

### అధ్యక్షులుగా రామరాజు, కార్యదర్శిగా బహదూర్





**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం ఇండస్ట్రియల్ పార్క్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా సిరికొండ రామరాజు, కార్యదర్శి గా బహదూర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం యర్రబాలెం లోని భగవాన్ మహావీర్ గోశాల ఆవరణలో ఇండస్ట్రియల్ పార్క్ ఓనర్స్ అసోసియేషన్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. అసోసియేషన్ ఉపాధ్యక్షులు గా ఎం. కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి గా ప్రవీణ్, కోశాధికారి గా చీదేళ్ల శ్రీనివాస్, ఎక్సిక్యూటివ్ సభ్యులు గా షేక్ సలీమ్, ఎం వంశీకృష్ణ,వై బాల శివారెడ్డి, కోలా వెంకటరమణ లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన ఇండస్ట్రియల్ పార్క్ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులకు పలువురు పరిశ్రమల యజమానులు, అద్దె దారులు అభినందనలు తెలిపారు. ఇండస్ట్రియల్ పార్క్ సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గ సభ్యులు తమ వంతు కృషి చేయాలని కోరారు.

## ఆరోగ్య సహాయకులకు జీయర్ స్వామి దివ్య ఆశీస్సులు

మంగళగిరి, మేజర్ న్యూస్:

ఉద్యోగాలు కోల్పోయి కష్టకాలంలో వున్న వైద్య ఆరోగ్య శాఖలోని ఆరోగ్య సహాయకులకు అంతా మంచే జరుగుతుందని ఆధ్యాత్మిక గురువు త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి దివ్య ఆశీస్సులు అందజేశారు. నగర పరిధి ఆత్మకూరు శ్రీశైలనగర్ లోని బాపూజీ విద్యాలయం ఆవరణలో జరుగుతున్న ధనుర్మాస వ్రతదీక్ష కార్యక్రమంలో పాల్గొన్న చిన జీయర్ స్వామిని ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీవీవీ ప్రసాద్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్రంలోని వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న దాదాపు వెయ్యి మంది ఆరోగ్య సహాయకులు ఉద్యోగాలు కోల్పోవడంతో వారి కుటుంబాలు తీరని కష్టాల్లో ఉన్నాయని, వారి కష్టాలు తీరేలా ఆశీస్సులు అందజేయాలని స్వామీజీని కోరామన్నారు. అందుకు చిన్న జీయర్ స్వామి స్పందించి కష్టాల్లో వున్న ఆరోగ్యసహాయకుల కుటుంబాలకు తన ఆశీస్సులు అందజేశారన్నారు. దైవాంశ సంభూతులైన చిన జీయర్ స్వామి ప్రత్యక్ష దర్శనం, ఆశీస్సులు దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని, వారి వాక్కు ఫలంతో తప్పకుండా తమకు న్యాయం జరుగుతుందనే దృఢ విశ్వాసంతో వున్నామన్నారు. ఆరోగ్యసహాయకుల సమస్యపై వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులను కూడా కలిసి వినతిపత్రాన్ని అందజేస్తామని తెలిపారు.



# బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేకంగా వడ్డే ఓబన్న పోరాటం చేశారన్నారు. 1845 సంవత్సరంలో దాదాపు 9000 మంది సైనికులను బ్రిటిష్ వారితో పోరటానికి సిద్ధం చేశారన్నారు. దేశ స్వాతంత్ర్య సమరంలో వడ్డేర కులస్థుల పాత్రను ప్రజలందరికీ తెలియచేయాలన్న లక్ష్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను రాష్ట్ర , జిల్లా స్థాయిల్లో ఘనంగా నిర్వహించాలని ఉత్తర్వులను జారీ చేశారన్నారు. వెనుకబడిన తరగతుల అభ్యున్నతికే ఆనాడు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించగా అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో ఏపీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీసీలకు రూ.39,007 కోట్లు అత్యధిక కేటాయింపులు చేసిందన్నారు. వడ్డేరలతో పాటు వెనుకబడిన తరగతులకు చెందిన మహానుభావుల సేవలను గుర్తిస్తూ వారి జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దటానికి, వారికి సంక్షేమ పథకాలు అమలు చేయటానికి రాష్ట్ర బడ్జేట్ లో బలహీనవర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి బీసీ సంక్షేమ శాఖ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు మెగా డీఎస్సీ నిర్వహించటానికి తొలి సంతకం చేస్తే బీసీ సంక్షేమ శాఖ బీసీ స్టడీ సర్కిల్స్ ద్వారా 26 జిల్లాలలో ఉచితంగా డీఎస్సీ కోచింగ్ ఇవ్వటానికి తొలి సంతకం చేయటం జరిగిందన్నారు. త్వరలోనే ఆన్ లైన్ ద్వారా డీఎస్సీ కోచింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. బీసీల స్వయం ఉపాధి పథకాల కోసం బీసీ కార్పోరేషన్ ద్వారా 1,33,849 లబ్ధిదారులకు రూ.1977.53 కోట్లు కేటాయించారన్నారు. దీనిలో భాగంగా మిని డెయిరీ యూనిట్లకు 12,278 లబ్ధిదారులకు రూ.605.47 కోట్లు, గొర్రెలు, మేకలు యూనిట్లకు 2,772 లబ్ధిదారులకు రూ. 52.81 కోట్లు, జనరిక్ మెడికల్ షాపులకు 792 లబ్ధిదారులకు రూ. 61.72 కోట్లు తదితర ఉపాధి పథకాలకు బ్యాంకు లింకేజీతో రాయితీతో ఆర్థిక సహయం అందిచనున్నామన్నారు. కూటమి ప్రభుత్వం బీసీల పక్షపాత ప్రభుత్వమని స్పీకర్ తో పాటు, కీలక శాఖలకు చెందిన ఎనిమిది మంది మంత్రులు, ఆరుగురు ఎంపీలు బీసీ వర్గాలకు చెందిన వారే అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా రాష్ట్ర స్థాయిలో ఎంతో మంది ఉన్నతాధికారులుగా బీసీ వర్గాలకు చెందిన వారిని నియమించారన్నారు. వడ్డే ఓబన్న స్ఫూర్తితో ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు గత ప్రభుత్వాన్ని ఓడించి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావటంలో వడ్డేర కులస్థులు ఎంతో కృషి చేశారన్నారు. రాళ్ళు కొట్టే వృత్తిలో నుంచి వచ్చిన నాకు వడ్డేర కులస్థుల కష్టాలు పూర్తిగా తెలుసు అని, వారు మాట ఇచ్చితే ఎంత కష్టమైన నెరవేరుస్తున్నారన్నారు. వడ్డేరలను ఎస్టీలలో చేర్చే అంశంతో పాటు, వారి ఉపాధికి అవసరమైన జీవోలు అమలు, మైనింగ్ క్వారీలలో రిజర్వేషన్లు కల్పించటం, శాసన మండలి, నామిటేడ్ పదవులలో ప్రాధన్యత కల్పించాల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, యువ నాయకులు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్ళి సానుకూలంగా నిర్ణయాలు తీసుకునేలా కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేశంలో ఎక్కడ లేనివిధంగా ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్లు రూ. 4000 లకు పెచంటం జరిగిందని, అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయటంతో పాటు, ఉచిత ఇసుక విధానం ద్వారా ఉచితంగా ఇసుకను అందిస్తుందన్నారు. అమరావతి, పోలవరం నిర్మాణాలు వేగవంతం చేస్తున్నారని, పరిశ్రమలు వస్తున్నాయని ఉపాధి అవకాలు మెరుగు అవుతున్నాయన్నారు. గుంటూరు నగరంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయటానికి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ కమిషనర్ డా. ఎ మల్లిఖార్జున మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో వడ్డే ఓబన్న చేసిన పోరాటాలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా రాష్ట్ర స్థాయిలోను, జిల్లా స్థాయిల్లోను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వం బడ్జేట్ లో రూ 39,007 కోట్లు కేటాయిందన్నారు. గత ఏడు నెలలుగా బీసీల సంక్షేమానికి 17 రకాల స్వయం ఉపాధి పథకాల కోసం బ్యాంకు లింకేజీతో రాయితీ రుణాలు మంజూరుకు రూ.1977.53 కోట్లు కేటాయించటం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో గత ప్రభుత్వ ఆరాచక పాలనను విముక్తి కలిగించటంలో వడ్డెర కులస్థులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సహకారం అందించారన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా సుపరిపాలన చేస్తుందన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయంగా వడ్డెర కులస్థులను అభివృద్ధి చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, యువనాయకులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో రైతులు, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం వడ్డె ఓబన్న ప్రాణాలు పణంగా పెట్టి బ్రిటిష్ వారితో పోరాడన్నారు. ఆయన స్ఫూర్తిని , త్యాగాలను భావితరాలకు తెలిసేలా ప్రభుత్వం జయంతి ఉత్సవాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం వెనుకబడిన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు ఎండీ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గణనీయమైన పాత్ర పోషించారని, ఆయన జయంతిని రాష్ట్ర , జిల్లా స్థాయిలో అధికారికంగా చేపట్టాలన్న ఆలోచన చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.హిందుపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఫోన్ లో సందేశమిస్తూ స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న జయంతి సంధర్భంగా ఘనంగా నివాళులర్పిస్తున్నామన్నరు. వడ్డే ఓబన్న స్వాతంత్ర్యపోరాటాలు, త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ఆయన అశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు.రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం చైర్మన్ గురు మూర్తి మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో వడ్డే ఓబన్న పాత్ర చాలా కీలకమైనదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమానికి, స్వయం ఉపాధి పథకాలకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు.నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ గుంటూరు నగరంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ప్రాధాన్యత కలిగిన ప్రదేశంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నరు. నగరపాలక సంస్థ కాంట్రాక్టు పనులలో వడ్డేరలకు ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో వడ్డే ఓబన్న వారసులు వడ్డే బాల నరిసింహులను మంత్రి ఎస్ సవిత సన్మానించారు.

# రోగులు ఫుల్ – వైద్యుల నిల్



(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు వెనుకబడిన ప్రాంతాలు ఎక్కువగా ఉండటంతో ఇక్కడ ప్రజల్లో చదువుకున్న వారి శాతం కూడా తక్కువ ఉండటంతో ప్రజలు వైద్య నిమిత్తం బొల్లాపల్లి గ్రామంలోని గవర్నమెంట్ హాస్పటల్ ఒక, గర్భిణీలు కాన్పులకు బొల్లాపల్లి పీహెచ్సీకి కి వస్తారు. హాస్పిటల్ లో ఇద్దరు వైద్యులు, సిబ్బంది ఉంటారు. శనివారం మండలంలోని అనేక గ్రామాల నుండి గర్భిణీలు, సీజనల్ జ్వరాలతో రోగులు ఆసుపత్రికి వచ్చి 9 గం నుండి 12.30 వరకు వేచి ఉండి వైద్యులు లేక అనేక ఇబ్బందులు పడ్డారు. ఆసుపత్రిలో రక్త పరీక్షల కేంద్రానికి కూడా తాళాలు వేసి ఉన్నారు. 8 గంటల నుండి రోగులకు అందుబాటులో ఉండాల్సింది డాక్టర్లు విధులకు రాలేదని రోగులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. బొల్లాపల్లి ప్రాథమిక వైద్యశాలలో సక్రమంగా వైద్య సేవలు అందడం లేదని, డాక్టర్లు డ్యూటీకి రాకపోవడం, రోగులను ఇబ్బంది పెట్టడం, ప్రోటోకాల్ కూడా పాటించకుండా జగన్ ఫోటోలు ఉంచడం పై టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మినీ గోకులాలతో రైతులకు ఆర్థిక భరోసా

(మొదటి పేజీ తరువాయి)



నాదెండ్ల మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం ఎంతోమంది గ్రామీణ ప్రాంతా రైతులకు ఉపాధి కల్పిస్తోందని చెప్పారు.అలాగే పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పశువులకు గ్రాసం వేసి కొంతసేపు వాటితో గడిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో గుంతలు పూడ్చే పనులు కూడా నిర్వహించలేని పరిస్థితి ఉండేదన్నారు. డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గత ఏడాది పల్లెల్లో రహదారుల నిర్మాణం జరిగిందన్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెనాలి నియోజకవర్గం లో గ్రామీణ రహదారుల నిర్మాణం కోసం మరో రూ. 25 కోట్లు కేటాయించిన విషయాన్ని మంత్రి తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నేడు మినీ గోకులం షెడ్లను ప్రారంభించామని తెలిపారు. మినీ గోకులాలతో రైతులకు ఆర్థిక బాసట, ఉపాధి లభిస్తుంది. ఈ పథకంలో రైతులు 10% ఏర్పాటు చేసుకుంటే, ప్రభుత్వం 90% సబ్సిడీ అందిస్తోంది. ఆత్తోట గ్రామంలో అంగన్వాడీ కేంద్రం లో చిన్నారులకు భోగి పండ్లు పోసి సంక్రాంతి సంబరాలను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 170 సీసీ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయగా, 60% రోడ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. అలాగే, మినీ గోకులం షెడ్ల కోసం 386 మందికి మంజూరు చేయగా, ఈరోజు 170 షెడ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. అత్తోట గ్రామంలో జిల్లాస్థాయి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పథకం పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు వంటి షెడ్ల నిర్మాణానికి వర్తిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెదేపా, బిజెపి నేతలతో పాటు పలువురు అధికారులు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కోడి పందాలు, జూదం, ఇతర నిషేధిత ఆటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## పెదకాకాని సీఐ.నారాయణ స్వామి

పెదకాకాని మేజర్ న్యూస్:-

కోడి పందాలు, జూదం నిర్వహించిన, ఆడిన కఠిన చర్యలు చేపడతామని పెద కాకాని సీఐ టిపి.నారాయణ స్వామి హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత కోడి పందాలు, జూదం నిషేధిత ఆటలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. నిర్మానుష ప్రదేశాలలో నిషేధిత ఆటలు నిర్వహించకుండా ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా మద్యం సేవించి అల్లరి సృష్టించిన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.



# నీతిమంతుల జ్ఞాపకం ఆశీర్వాదకరం



గుంటూరు మేజర్ న్యూస్ :

నీతిమంతులను జ్ఞాపకం చేసుకోవడం ఆశీర్వాదకరమని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి అభిప్రాయపడ్డారు. రత్నపురి కాలనీలో జరిగిన సాక్షి శేషులు, యేసు క్రీస్తు ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ జెనిపల్లి దేవిడ్ మొదటి జ్ఞాపకార్ధ కూడికకు ఆయన హాజరై ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దైవ జనులు పాస్టర్ జెజెఎస్ ఆరోన్ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, రెవరెండ్ డాక్టర్ జెనిపల్లి దేవిడ్ తన జీవిత కాలమంతా సన్మార్గంలో పయనించిన సచ్చీలురని తెలిపారు. కరుణామయుడైన క్రీస్తు శాంతి సందేశాన్ని ప్రజలందరి దరి జేర్చడంలోనే తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. తదనంతరం ఆయన కుమారుడైన ఆరోన్ ఈ ఆనవాయితీని ముందుకు తీసుకెళ్ళడం మంచి విషయమని లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దూపాటి వంశీ, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, పార్టీ నేతలు నూనె ఉమామహేశ్వరరెడ్డి, గోళ్ళ శివశంకర్ యాదవ్, ఆలా కిరణ్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## మండల గ్రామాలలో కోడిపందాలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సై ఎస్. వెంకట రవి.

దుగ్గిరాల, మేజర్ న్యూస్

దుగ్గిరాల మండల పరిధిలోని గ్రామాల్లో కోడిపందాలు జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని దుగ్గిరాల ఎస్ ఐ ఎస్ వెంకట రవి హెచ్చరికలు జారీ చేశారు .సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు .కోడిపందాలు జూదం.నకు దూరంగా ఉండాలని యువతకు సూచించారు. నిర్మానుష్య ప్రదే శాల్లో కోడి పందేలు నిషేధిత ఆటలు నిర్వహించకుండా ప్రత్యేక నిఘాఏర్పాటు. చేయడం జరిగిందని, పండుగ సందర్భంగా మద్యం సేవించి అల్లర్లు సృష్టించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని ఎస్ఐఎస్ వెంకట రవి హెచ్చరికలు జారీ చేశారు..

# దేశభక్తికి , ధైర్యానికి నిలువెత్తు రూపం వడ్డె ఓబన్న

నగరంలో వడ్డె ఓబన్న భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి
జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



గుంటూరు మేజర్ న్యూస్ :

స్వాతంత్ర సమరంలో గణనీయమైన పాత్ర పోషించిన దేశభక్తుడు... ప్రజల కోసం, రైతుల కోసం తన తుది శ్వాస వరకు పోరాడిన వీరుడు వడ్డె ఓబన్న దేశభక్తికి , ధైర్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు శనివారం వడ్డె ఓబన్న 218 వ రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవముల సందర్భంగా గుంటూరు శ్రీనివాసరావుతోటలోని ఏ -1 కన్వెన్షన్ హాల్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్డె ఓబన్న విగ్రహానికి జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి పూలమాలలు వేసి జయంతి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఎందరో మహానుభావులు తమ ప్రాణాల్ని ఫణంగా పెట్టి దేశానికి స్వతంత్ర్యం తీసుకువచ్చారన్నారు. వడ్డె ఓబన్న లాంటి త్యాగధనుల జయంతిని అధికారికంగా ప్రభుత్వం చేపట్టడం సంతోషకరమన్నారు. ఓబన్న స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. నగరంలో ఓబన్న భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆళ్ళ హరి ప్రభుత్వాన్ని కోరారు.

# ఆదివారం నుండి జిఎంసి సంక్రాంతి సంబరాలు ప్రారంభం

నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :

గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో యన్టీఆర్ మునిసిపల్ క్రీడా ప్రాంగణం ఈ నెల 12 నుండి 15 వరకు నిర్వహించనున్న సంక్రాంతి సంబరాల్లో తొలి రోజు (ఆదివారం) ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ముగ్గుల పోటీలు (రంగోలి) మరియు మెహంది పోటీలను నిర్వహిస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఎన్టీఆర్ స్టేడియంలో సంక్రాంతి సంబరాల ఏర్పాట్లపై అధికారులు, ఆర్గనైజింగ్ కమిటి సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 4 రోజులపాటు తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నామన్నారు. సంబరాల్లో భాగంగా ఆదివారం 9 గంటల నుండి 11 గంటల వరకు ముగ్గుల పోటీలు (రంగోలి) మెహంది (మహిళలు, పిల్లలకు) జరుగుతాయని తెలిపారు. ఇప్పటికే సంబరాల్లో నిర్వహించే వివిధ పోటీలకు పెద్ద సంఖ్యలో ప్రజలు తమ పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. సంబరాలు జరిగే స్టేడియంలో మౌలిక వసతుల ఏర్పాటుకు అధికారులు, నిర్వహణ కమిటి ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని తెలిపారు. సంబరాలకు కూడా పిల్లలు, పెద్దలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, సిటి ప్లానర్ రాంబాబు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, నిర్వహణ కమిటి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# ఘరానా మోసగాడు చుక్కా బాబు జైలుకు..

## రియల్ ఎస్టేట్, ఉద్యోగాల పేరుతో ఘరానా మోసం.

## 59 లక్షలకు టోకరా..

అరెస్ట్ వివరాలను వెల్లడించిన మంగళగిరి పట్టణ సీఐ డి వినోద్ కుమార్





మంగళగిరి, మేజర్ న్యూస్:

రియల్ ఎస్టేట్, ఉద్యోగాల పేరుతో పలువురి వద్ద లక్షల్లో నగదు తీసుకొని మోసగించిన ఘరానా మోసగాడిని పట్టణ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పట్టణ సీఐ వినోద్ కుమార్, ఎస్ఐ హరిబాబు తో కలిసి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు... గుంటూరు రాజీవ్ గాంధీ నగర్ కు చెందిన చుక్కా బాబు అలియాస్ లవ్ బాబు గత కొన్నేళ్ళుగా మంగళగిరిలో నివసిస్తూ కారు డ్రైవర్ గా పని చేస్తున్నాడు. కుటుంబ ఆర్థిక ఇబ్బందులు నేపథ్యంలో అతని కుటుంబ సభ్యులు స్నేహితులు ఒక పథకం ప్రకారం లగ్జరీ కార్లు అద్దెకు తీసుకుని తిరుగుతుంటారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అమాయకులు కనబడితే వాళ్ళని నమ్మకంగా పరిచయం చేసుకొని, తమకు మంచి పలుకుబడి ఉందని ఉద్యోగాలకు ఇప్పిస్తామని నమ్మించి లక్షల్లో డబ్బులు వసూలు చేసి ఆ డబ్బుతో విలాసవంతంగా జీవించేవారు. ఈ క్రమంలో గత ఏడాది క్రితం పొన్నూరు కు చెందిన దాసరి రామ్మోహనరావు అనే వ్యక్తిని చుక్కా బాబు అతని స్నేహితులు వంశీకృష్ణ , తరుణ్ లతో పాటు కుటుంబ సభ్యులు పరిచయం చేసుకుని రామ్మోహనరావు తమ్ముడికి హైకోర్టులో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికారు. అంతటితో ఆగకుండా హైకోర్టులో స్టెనోగా పనిచేసే అరుణ్ అనే అతను చనిపోయాడని, అతని పేరు మీద రాజధానిలో రెండు ఎకరాలు భూమి నలుగురు హైకోర్టు న్యాయమూర్తుల కస్టడీలో ఉందని, రూ.50 లక్షలకు ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయిస్తామని నమ్మబలికి మొత్తం రూ. 59లక్షలు తీసుకున్నారు. డబ్బులు తీసుకుని రోజులు గడచినా భూమి రిజిస్ట్రేషన్ చేయించకపోవడంతో బాధితుడు రామ్మోహనరావు మోసపోయానని గ్రహించి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఎ ఒన్ నిందితుడు చుక్కా బాబును విజయవాడలో అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత మనదే - కెఎల్ యు డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్

తాడేపల్లి, మేజర్ న్యూస్:



పెట్టుబడి పెట్టండి అనూహ్య లాభాలొస్తాయని సామాజిక మాధ్యమాల్లో వచ్చే లింకులను క్లిక్ చేస్తే వచ్చే ప్రకటనలను నమ్మిపలువురు మోసపోతున్నారని, ఇలాంటి బూటకపు ప్రకటనలతో లాభాల ఆశ చూపి ప్రజల కష్టార్జితాన్ని సైబర్ నేరగాళ్లు దోచేస్తున్నారని అప్రమత్తంగా ఉండాలని కెఎల్ యూనివర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ సూచించారు. శనివారం ఇప్పటం గ్రామంలో కెఎల్ యు ఎన్ఎస్ఎస్ విభాగం, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ డేటా సైన్స్ ఆధ్వర్యంలో వాలంటీర్లు సైబర్ మోసాలపై ఇంటింట అవగాహన కల్పించారు. కార్యక్రమం సమన్వయకర్త పి.సురేష్, వాలంటీర్లను కెఎల్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్,కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు.

# ఓబన్న వీరోచిత పోరాటం వెలకట్టలేనిది

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :**

స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న వీరోచిత పోరాటం వెలకట్టలేనిదని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శనివారం నగరాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి నగర కమిషనర్ ఎంఎల్సీ చంద్రగిరి ఏసురత్నం, అధికారులతో కలిసి పూలమాల వేసి నివాళి అర్పించారు. అటువంటి పోరాట యోధుని జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, సిఎంహెచ్ డాక్టర్ అమృత, ఎంహెచ్ఓ డాక్టర్ రవి బాబు, బయాలజిస్ట్ మధుసూదన్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేతలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

## ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బండారు ఆనంద ప్రసాద్




**మంగళగిరి టౌన్ , మేజర్ న్యూస్:**

చేనేత వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కోసం అందరూ నడుం బిగించాలని చేనేత కులాలకు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్(ఏఐడబ్ల్యూఎఫ్) జాతీయ అధ్యక్షులు బండారు ఆనంద ప్రసాద్ పిలుపు ఇచ్చారు. రాజకీయ పార్టీలు కూడా చేనేత వార్గాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ప్రప్రథమ నూతన సంవత్సర క్యాలెండర్ ను గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణంలోని ఆర్ఆర్ కన్వెన్షన్ లో ఈరోజు చేనేత నాయకులు సమక్షంలో ఈరోజు ఆవిష్కరించారు. అనంతరం ఫెడరేషన్ నేతల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బండారు ఆనంద ప్రసాద్ మాట్లాడుతూ, చేనేత ప్రముఖులందరూ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి వచ్చినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. చేనేత వర్గాల వారు రాజకీయంగా మరింతగా ఎదగాలన్నారు. చేనేతల ప్రాధాన్యతను మరింత పెంచుకోవాలని చెప్పారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని అన్నారు. చేనేతలకు రాజకీయంగా అన్ని పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. చేనేతలకు రాజకీయ ప్రాధాన్యత తగ్గిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా బలపడటానికి చేనేత వర్గాల వారందరూ అందరూ కలిసికట్టుగా ముందుకురావాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మంగళగిరి మున్సిపల్ మాజీ చైర్మన్, జనసేన నాయకులు గంజి చిరంజీవి, ఆప్కో మాజీ చైర్మన్ చిల్లపల్లి మోహనరావు, రాష్ట్ర చేనేత ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ వావిలాల సరళాదేవి, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ సమతం రమణ మహేష్, రాష్ట్ర అధ్యక్షుడు ఎనిమిల శివరాం ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, లేపాక్షి మాజీ కార్పొరేషన్ చైర్మన్ బడిగంచల విజయలక్ష్మి, చేనేత నాయకులు అవ్వారు ముసలయ్య, పి. బాలయోగి, నక్కిన చిన్న వెంకటరాయుడు, మునగాల మల్లేశ్వరరావు, రామనాథం పూర్ణచంద్రరావు, కూరపాటి కోటేశ్వరరావు, జొన్నాదుల మణి, కాసుల రవి, కట్ట హేమచందర్, కె. గణపతి, కె.లక్ష్మణరావు, ఆకురాతి రాజేష్, బత్తూరి మోహనరావు, కుమారస్వామి,జీవీ నాగేశ్వరరావు, రామనాథం పరమేశ్వరరావు, దామర్ల కుభేరస్వామి, ఇంజమూరి శ్రీనివాసరావు, పొట్లాబత్తుల లక్ష్మణరావు, రాపోలు జగన్, జొన్నాదుల భిక్షారావు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన మహిళల జీవితాలకు చుక్కాని సావిత్రిబాయి పూలే - ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

అణగారిన మహిళ జీవితాలకు అక్షర చుక్కాని సావిత్రిబాయి పూలే అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి పేర్కొన్నారు. శనివారం గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలకు మంత్రి సవిత, ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు మంత్రి, ఎమ్మెల్యే ఇతర నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పు కోసం సావిత్రి బాయి పూలే దంపతులు పునాది వేశారని, మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించారని, అణచివేతలకు గురైనవారికి న్యాయం అందించేందుకు తమ జీవితాన్ని అర్పించారని తెలిపారు. మహిళలు వంటింటికే పరిమితి కాకూడదని, వారిని ఉన్నతమైన వ్యక్తులుగా తయారు అవ్వాలన్న లక్ష్యంతో సావిత్రిబాయి శ్రమించారన్నారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ



స్ఫూర్తిదాయకమని, మహిళలను అక్షరాస్యు లను చేయడానికి సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారని, వంటింటి నుండి అంతరిక్షం వరకు మహిళలు ఎదిగారు అంటే అది సావిత్రిబాయి పూలే లాంటి మహనీయుల కృషేనని, ఇటువంటి మహనీయులను మనం ఆదర్శంగా తీసుకుని, సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

## హెల్త్ సూపర్ వైజర్ జయలక్ష్మికి పీహెచ్ఎన్ గా పదోన్నతి



**మంగళగిరిటౌన్, మేజర్ న్యూస్:**

మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీ లో హెల్త్ సూపర్వైజర్ గా పనిచేస్తున్న వెలగపూడి జయలక్ష్మిని పీహెచ్ఎన్ గా పదోన్నతిపై నెల్లూరు జిల్లా మనుగోలు పీహెచ్సీకి బదిలీ చేస్తూ వైద్య ఆరోగ్యశాఖ రీజినల్ డైరెక్టర్ శ్రీమతి సుచరిత ఉత్తర్వులు జారీ చేశారు. జయలక్ష్మి గత 33 సంవత్సరాల నుంచి వైద్య ఆరోగ్య శాఖలో నూతక్కి, పెదవడ్లపూడి పీహెచ్సీలలో ఏఎన్ఎంగా, గిద్దలూరు మండలం సంజీవరావుపేట, మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ హెల్త్ సెంటర్లలో హెల్త్ సూపర్వైజర్ గా విశిష్టమైన సేవలు అందిస్తూ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ప్రజల మన్ననలు పొందారు.

## భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు తగలబెట్టాలని సిపియం పిలుపు



**గుంటూరు మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో పదేపదే విద్యుత్ భారాలు మోపడానికి నిరసనగా ఈ నెల 13న భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు దగ్ధం చేయాలని సిపియం పిలుపునిస్తుందని సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి అధినేతగా వున్న చంద్రబాబు ఎన్నికల ముందు మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచముఅని పదే పదే చెప్పి వాగ్దానం చేసిన అధికారంలోకి వచ్చారు. ఆ మేరకు అమలు చేయాల్సిన ప్రభుత్వం దానికి భిన్నంగా అధికారంలోకి వచ్చినప్పటినుండి సర్దుబాటు చార్జీల పేరుతో దొడ్డిదారిన విద్యుత్ ఛార్జీలు పెంచుతుందన్నారు. ఈ నెలలో వచ్చిన కరెంట్ బిల్లులో గతంలో 2022 ఏప్రిల్, 2023 ఏప్రిల్లో వినియోగించుకున్న కరెంట్కు, ఇటీవలే 2024లో నవంబర్లో చెల్లించిన కరెంటు బిల్లులకు కూడా సర్దుబాటు ఛార్జీలపేరుతో ప్రజలపై భారాలు మోపారు. రానున్న కాలంలో ఈ బాదుడు ఆగిపోయే పరిస్థితి లేదు. ఈ నెలలో కట్టిన విద్యుత్ బిల్లులకు కూడా వచ్చే నెలలో సర్దుబాటు చార్జీలపేరుతో ప్రజలపై భారాలు వేసేదానికి సిద్ధంగా వుంది. అందుకని అసాధారణంగా పెరుగుతున్న విద్యుత్ బిల్లులకు రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత. విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసిస్తూ ప్రజలందరూ భోగి మంటల్లో విద్యుత్ బిల్లులను దగ్ధం చేసి నిరసన తెలియజేయాలని సిపియం పిలుపునిస్తుంది. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ భారాలను దొడ్డిదారిన ప్రజలపై భారాలు మోపడం మానుకుని గతంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

## మాజీమంత్రి ప్రత్తిపాటి



**యడ్లపాడు, మేజర్ న్యూస్**

ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి,స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు .మండలంలోని తిమ్మాపురం గ్రామంలో రూ.2.30లక్షలతో నిర్మించిన మినీ గోకులం షెడ్ల ను శనివారం ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల తొలి పండుగ సంక్రాంతి అని, అటువంటి పండుగ వేళ అన్నదాతల లోగిళ్లు కళకళలాడాలనే సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం బాగుంటుందని.. ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా, పుట్టిన ఊరిని, కన్నతల్లిని, అన్నంపెట్టే అన్నదాతను ఎప్పటికీ మరువకూడదని పుల్లారావు తెలిపారు. గోకులం షెడ్లను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని, అప్పుడే ప్రభుత్వ ఆలోచనలు సఫలీకృతం అవుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో హేమలత , మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కామినేని సాయి బాబు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పావులూరి శ్రీనివాస రావు, పావులూరి పిచ్చయ్య తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తుదిపోరుకు చేరుకున్న తాడేపల్లి సూపర్ లీగ్



తాడేపల్లి, మేజర్ న్యూస్: జనసేన నాయకులు జొన్న రాజేష్, టీడీపీ నాయకులు గాదె వినయ్ ఆధ్వర్యంలో మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ఉండవల్లి దేవుడు మాన్యం గ్రౌండ్లో తాడేపల్లి సూపర్ లీగ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు శుక్రవారం రోజు లీగ్ దశ ముగిసిన సెమీ ఫైనల్స్ ఫైనల్స్ కి ఎంటర్ అయ్యాయి. ఈ సందర్భంగా జనసేన నాయకులు జొన్న రాజేష్ మాట్లాడుతూ తాడేపల్లి సూపర్ లీగ్ లో జరుగుతున్న ప్రతీ మ్యాచ్ లైవ్ ఇస్తున్నామని.. దానికి యువత, స్థానిక ప్రజల నుండి విపరీతమైన స్పందన వచ్చిందన్నారు. ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు..ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో జనసేన, తెలుగుదేశం, బీజేపీ కలిసి సంయుక్తంగా ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఐదో రోజు క్వార్టర్ ఫైనల్స్ లో ఆరు మ్యాచ్ లు జరగ నరసింహ సీసీ, ఫ్యాక్టరీ సీసీ, కె పి ఎల్ వారియర్స్ ,తేజ 11 విజయం సాధించి సెమీ ఫైనల్స్ కు చేరుకున్నాయని తెలిపారు. ఆదివారం సెమీ ఫైనల్స్ నిర్వహించి అదేరోజు సాయంత్రం ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తామని తెలిపారు. ఫైనల్ విజేతలకు బహుమతులు కూటమి నాయకులు బహుమతులు ప్రదానోత్సవం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తోట సాంబశివరావు, 19 వ వార్డు జనసేన అధ్యక్షులు కాశీమాల దినేష్ చక్రవర్తి,జాతీయ కాపు సంఘం ఉపాధ్యక్షులు,యర్రం శెట్టి రాము, టోర్నమెంట్ ఆర్గనైజర్ గాజుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు




**నూజెండ్ల మేజర్ న్యూస్:-**

భరతమాత బానిస సంకెళ్ల విముక్తి కోసం పోరాడిన త్యాగధనుడు దేశ తొలి స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలు వదిలిన తెలుగు వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి,జడ్పిటిసి సభ్యులు జడ్డా సుబ్బులు రామయ్య ఓబన్న చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి మాట్లాడుతూ వడ్డే ఓబన్న జీవితం స్వాతంత్ర పోరాటంలో చేసిన త్యాగం, ధైర్యం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని అన్నారు. ఓబన్న వంటి మహానుభావుల త్యాగాలను గుర్తించి మనం కూడా తమ మార్గంలో నడిచి సమాజానికి,దేశానికి సేవ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పార్ధసారథి, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, పంచాయతీ కార్యదర్శి నాగూర్ లాలు,కార్యాలయం సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో మినీ గోకులం షెడ్లు ప్రారంభోత్సవం



నూజెండ్ల మేజర్ న్యూస్:-మండలంలోని నూజెండ్ల, అప్పాపురం, జడ్డవారిపాలెం గ్రామాలలో గోకుల్ షెడ్లను జడ్పిటిసి సభ్యులు జడ్డా సుబ్బులు రామయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఏ చైర్మన్ లగడపాటి వెంకట్రావు, నూజెండ్ల సర్పంచ్ వీర్ల వెంకటస్వామి, అప్పాపురం సర్పంచ్ దాసరి రవీంద్ర, జడ్డవారిపాలెం సర్పంచ్ పున్నారావు ఏపీవో ఆంజనేయరాజు, డిసిచైర్మన్ బుల్లేశ్వరరెడ్డి, పంచాయతీ కార్యదర్శి జానీభాష,రామకృష్ణ గంగినేని ఆంజనేయులు, లగడపాటి సూరిబాబు, నంబుల గురునాథం, చిరంజీవి, బ్రహ్మనాయుడు, టెక్నికల్ అసిస్టెంట్స్ భాస్కర్ రెడ్డి,సతీష్,ఎన్ఆర్ఈజీ సిబ్బంది గురువారావు, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేంద్ర



పెదకాకాని,మేజర్ న్యూస్ :- గుంటూరు, కృష్ణ, ఏలూరు జిల్లాల ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ప్రార్థనలు జరిగే మండల పరిధిలో నంబూరు గ్రామం జాతీయ రహదారి పక్కన దీని ఇజ్- తీమా ప్రార్థన మందిరంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొని ముస్లిం సోదరులు జరుపుకునే ప్రార్థన మందిరానికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి మహబాద్ మోసిన్, మైనార్టీ నాయకులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



యడ్లపాడు, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన యడ్లపాడులో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆటల పోటీలు నిర్వహించారు. స్థానిక పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో 90 మంది మహిళలు, బాలబాలికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరుగు పందెం, కుర్చీలాట, కుండకొట్టుడు, రంగవల్లులు పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు సినినటులు ముత్తవరపు పద్మారావు, ప్రజానాట్యమండలి కార్యదర్శి పెద్దిరాజు, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, నూతలపాటి కాళిదాసు, భార్గవి, వెంకటరత్నం బహుమతి ప్రదానం చేశారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా భవానీ, శిరీష వ్యవహరించారు. ఆకాష్, తరుణ్, మోహన్‌రెడ్డి, భరత్, తేజ, హేమంత్, నానీ, రోహిత్ క్రీడాపోటీలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళలు,యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

## శ్రీ పాటిబండ్ల సీతారామయ్య హై స్కూల్ లో ఎన్.సి.సి విద్యార్థిని విద్యార్థులకు టెస్ట్



**గుంటూరు, మేజర్ న్యూస్ :**

భారత సాయుధ దళాల యువ విభాగం, సైన్యం, నేవీ మరియు ఎయిర్ ఫోర్స్‌తో కూడిన ట్రై-సర్వీసెస్ ఆర్గనైజేషన్‌గా స్వచ్ఛంద ప్రాతిపదికన పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు చిన్న ఆయుధాలు మరియు డ్రిల్‌లో ప్రాథమిక సైనిక శిక్షణ అందిస్తూ సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యతను నెరవేర్చే విధంగా విద్యార్థిని విద్యార్థులకు ఒక క్రమశిక్షణ కరమైన జీవితాన్ని అలవర్చేందుకు నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ఎంతో తోడ్పడుతుంది అని 25 ఆంధ్ర బెటాలియన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కలనల్ దీపక్ కుమార్ శర్మ పేర్కొన్నారు. స్థానిక శ్రీ పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ నందు గుంటూరు గ్రూప్ ఎన్.సి.సి.లో శిక్షణ పొందిన విద్యార్థుల విద్యార్థులకు సంబంధించిన A సర్టిఫికెట్ ప్రాక్టికల్ పరీక్ష శనివారం నిర్వహించారు. ఈ పరీక్షకు గుంటూరు గ్రూప్ నుండి మొత్తం 30 పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు కలిపి 800 మంది క్యాండేట్స్ హాజరయ్యారు. రాత పరీక్ష అనంతరం డ్రిల్‌కు సంబంధించిన ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 25 ఆంధ్ర బెటాలియన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కలనల్ దీపక్ కుమార్ శర్మ పాల్గొని పరీక్షా విధానాన్ని పర్యవేక్షించారు అనతరం అయన మీడియాతో మాట్లాడుతూ భారతదేశంలో 1948లో ఎన్‌సిసి ఏర్పడింది అని ఆర్మీలో సిబ్బంది కొరతను తీర్చే లక్ష్యంతో ఇండియన్ డిఫెన్స్ యాక్ట్ 1917 కింద దీనిని రూపొందించడం జరిగిందని ముఖ్యంగా దేశంలోని పాఠశాల స్థాయి నుండి కళాశాల లో చదివే వివిధ రకాల విద్యార్థిని విద్యార్థులకు ఎన్.సి.సి. శిక్షణ అందించటం జరుగుతుందని తెలిపారు. ఎన్.సి.సి అనేది ఒక వ్యక్తిని క్రమశిక్షణలో నడిపేందుకు ఎంతో ఉపయోగపడుతుందని అంతేకాకుండా దేశం పట్ల, సమాజం పట్ల బాధ్యతను గుర్తు చేస్తూ సమాజానికి సేవ చేయాలనే భావాన్ని పెంపొందించేందుకు ఎన్.సి.సి. ఎంతో దోహదపడుతుందని అన్నారు. ముఖ్యంగా ఎన్.సి.సి. ని సెకండ్ లైన్ ఆఫ్ డిఫెన్స్‌గా అభివర్ణిస్తారని అటువంటి అత్యున్నత గుర్తింపు కలిగిన ఎన్.సి.సి. ద్వారా అన్ని రకాల అంశాలను కూడా నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ ఎన్.సి.సి ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు దేశంలోని వివిధ ప్రాంతాల యొక్క సామాజిక సాంస్కృతిక అంశాలను పై అవగాహన పెంపొందించుకోవటమే కాకుండా దేశం పట్ల తమ యొక్క బాధ్యతను గుర్తు చేస్తూ అందరం సమానమనే భావాన్ని పెంపొందించి పరిపూర్ణమైన వ్యక్తిగా నిలబడేందుకు ఎన్.సి.సి. తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 25 ఆంధ్ర బెటాలియన్ సుబేదార్ మేజర్ విజయ్ మోహితి మరియు 25 ఆంధ్ర బెటాలియన్ స్టాఫ్ పాల్గొన్నారు.

## కోడి పందాలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు. ఎస్సై సతీష్




**మాచవరం, మేజర్ న్యూస్**

కోడి పందాలు, జూదం, ఇతర నిషేధిత ఆటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది ఎస్సై కే సతీష్ అన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా కోడిపందాలు, జూదం ఇతర నిషేధిత ఆటలపై ఎలాంటి సమాచారం ఉన్న వెంటనే పోలీస్ వారికి తెలియపరిచిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి ఆయన అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ముఖ్యంగా యువత కోడి పందాలు, జూదం మరియు నిషేధిత ఆటలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి అల్లరి సృష్టించిన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన అన్నారు. సంక్రాంతి సెలవులకు విహార యాత్రలకు వెళ్లేవారు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. మండల పరిధిలో ఎక్కడ కోడిపందాలు జరిగిన తమకు సమాచారం అందించవలసిందిగా ప్రజలను ఎస్ఐ సతీష్ కోరారు.

### పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు...



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్**

వడ్డే ఓబన్న జయంతిని ఎన్డీఏ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడాన్ని హర్షం వ్యక్తం చేసిన బీసీ నాయకులు పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వడ్డె ఓబన్న జయంతిని జరపడానికి ఆమోదం తెలిపిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,మంత్రి వర్యులు నారా లోకేష్‌కి,గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావుకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మారెళ్ళవారిపాలేం లో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం.





నూజండ్ల మేజర్ న్యూస్:- మండలంలో మారెళ్ళవారిపాలేం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యుడు అమ్మిరెడ్డి నాగార్జున రెడ్డి పాల్గొని టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం కార్యక్రమం నిర్వహుకులను దుశ్శాలవాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూజండ్ల మండల ఎంపిపి జయరామిరెడ్డి, తుమ్మా వెంకటరెడ్డి, గంధం బాలిరెడ్డి, నక్కా నాగిరెడ్డి, మారెళ్ళవారిపాలేం సర్పంచ్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులకు మినీ గోశాలలు

**- ఎంపీడీవో ప్రసాదరావు.**

**వెల్దుర్తి, మేజర్ న్యూస్** :పల్నాడు జిల్లా, మండల కేంద్రమైన వెల్దుర్తి గ్రామంలో



పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మినీ గోశాలను ఎంపీడీవో ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే విధంగా పాడి,పంట అనే నినాదంతో అర్హులైన రైతులను గుర్తించి గోశాలలను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా అందించిందని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన రైతులకు 2.3 లక్షల విలువైన షెడ్లను 90% రాయితీతో అందించిందని, ఈ పథకం ద్వారా నగదును నేరుగా రైతు ఖాతాలోని జమ చేసే విధంగా చర్యలు తీసుకుందని అన్నారు. షెడ్ల నిర్మాణానికి అయ్యే రెండు లక్షల ముప్పై వేల రూపాయల్లో 23 వేల రూపాయలు మాత్రమే రైతు ఖర్చు చేయాల్సి ఉంటుందని మిగతా రెండు లక్షల ఏడు వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో గురజాల గురజాల క్లస్టర్ ఏ.పీ.డి కొండ మల్లికార్జునరావు, వెల్దుర్తి మండల ఎంపీడీవో ప్రసాద్ రావు, ఏపీవో రేఖ జ్యోతి, వెటర్నరీ డిపార్ట్మెంట్ సిబ్బంది, స్థానిక టిడిపి సీనియర్ నాయకులు జూలకంటి వెంకటరెడ్డి, పులుసు వీరారెడ్డి, పులుసు గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

పెదకాకాని,మేజర్ న్యూస్ :-

పెదకాకానిలో వేం చేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు తెలుగు సాంప్రదాయ వాతావరణము ప్రతిబింబించు విధముగా సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవముగా నిర్వహించు కార్యక్రమములో భాగముగా .13,14 రెండు రోజులు సంక్రాంతి సంబరాలు ఏర్పాటు చేసినట్లు దేవస్థాన ఉపకమీషనరు శ్రీ గోగినేని లీలాకుమార్ తెలియజేసినారు. సోమవారము ఆరుద్రోత్సవము సందర్భముగా తెల్లవారుజామున ఉత్తర ద్వార దర్శనము ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం గం.5 లకు భోగి మంటలు, ఉదయం గం. 5.30 గోపూజ అనంతరము శివముక్కోటి (ఆరుద్రోత్సవము) సందర్భముగా తెల్లవారుజామున ఉత్తర ద్వార దర్శనముగా భక్తులు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లను దర్శించుకొనవలసినదిగా తెలియజేసినారు. ఆరుద్రోత్సవము సందర్భముగా శ్రీ వారికి విశేష ద్రవ్యములతో మహాన్యాసపూర్వక మహా రుద్రాభిషేకము మరియు 108 కేజీల అన్నముతో అన్నసూక్త పూర్వక అన్నాభిషేకము అర్చకస్వాములు నిర్వహించిన,తదుపరి శ్రీ స్వామి వారికి విశేష అలంకరణ జరుగునని తెలిపారు. అన్నాభిషేకం తదుపరి మూడు ప్రసాదములు (పులిహోర,చక్రపొంగలి, దద్ధోజనం) తయారు చేసి భక్తులకు ప్రసాద వితరణ చేయుట జరుగును. తదుపరి ఉదయం గం. 9.00 ఆలయ ప్రాంగణములో మహిళలచే పొంగళ్ళు పొంగించుట జరుగునని కావున ఈ కార్యాక్రమములో భక్తులు పాల్గొనవలసినదిగా తెలియజేసినారు. సోమవారము ఆరుద్రోత్సవము, భోగి సందర్భముగా శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము నిర్వహించబడును. సదరు గ్రామోత్సవము నందు ప్రత్యేకముగా కొమ్ముదాసులు, చిన్నారులచే కోలాట భజన, మేళతాళములు,బాండ్ మేళములతో అత్యంత వైభోపేతముగా పెదకాకాని పుర వీధులలో ఉత్సవము నిర్వహించబడునని తెలిపారు .గ్రామోత్సవము వెంట భక్తులకు ప్రసాద వితరణ జరుగును.




భోగి పండుగ రోజు సాయంత్రం గం.4.00లకు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక పూజాధికములు నిర్వహించిన అనంతరము శ్రీ స్వామి వారి ఆశీస్సులతో చిన్నారులకు భోగి పండ్లు పోయబడును. భక్తులకు ప్రసాద వితరణ జరుగును. సంక్రాంతి పండుగ రోజున సంక్రాంతి పర్వదినము మంగళవారము ఉదయం గం.9.00 నుండి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము, సదరు గ్రామోత్సవము నందు సంక్రాంతి సాంప్రదాయము ఉట్టిపడు విధముగా హరిదాసులు, జంగం దేవరులు, గంగిరెద్దులు సన్నాయి, మేళతాళములతో అత్యంత వైభోపేతముగా పెదకాకాని పుర వీధులలో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు గ్రామోత్సవము నిర్వహించబడును.

ఆదే రోజు సాయంత్రం గం.3.00ల నుండి ఆలయ ప్రాంగణములో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి పోటీల నందు ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి విజేతలకు బహుమతులు అందించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి తెలియజేసినారు.కార్యక్రమములు నందు భక్తులు, పెదకాకాని మండల, గ్రామ మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో దేవస్థానమునకు విచ్చేసి దేవస్థానము వారు నిర్వహించు సంక్రాంతి వేడుకలలో పాల్గొని ప్రాచీన సంప్రదాయములు, ఆచారములు భావి తరములకు తెలియజేయుటకు సదరు అవకాశమును వినియోగించుకొనవలసినదిగా విజ్ఞప్తి చేయటమైనది.

## బకాయిల విడుదలతో నిజమైన సంక్రాంతిని తెచ్చిన సీఎం: చీఫ్ విప్ జీవీ



వినుకొండ మేజర్ న్యూస్:- రాష్ట్రంలో ఒకటేసారి రూ.6700 కోట్ల బకాయిల విడుదలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా లబ్దిదారులు అందరికీ నిజమైన సంక్రాంతిని అందించారని హర్షం వ్యక్తం చేశారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ప్రజలు, భిన్న వర్గాల క్షేమంపై సీఎంకు ఉన్న ప్రేమ, శ్రద్ధలకు ఇదే నిదర్శనమన్నారు. అయిదేళ్ల వైకాపా హయాంలో రూ. లక్షల కోట్ల వరకు పెండింగ్ బిల్లులు పెట్టి పోయారని, ఒకవైపు అప్పులు, వడ్డీలు కడుతునే ఈ భారాన్ని తీర్చుతూ రావడం చంద్రబాబు తప్ప మరొకరికి అయితే సాధ్యమయ్యేదే కాదన్నారు. దాన్లో భాగంగానే వైకాపా పాలనలో పండగరోజు కూడా పస్తులు పెడితే ఇప్పుడు పండగకు 2 రోజుల ముందే వేల కోట్లు నిధులతో అసలైన సంబరాలకు అవకాశం ఇచ్చారని ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులు, విద్యార్థులు, చిరువ్యాపారుల కళ్లల్లో ఆనందం నింపినందుకు వ్యక్తిగతంగా తనకు ఎంతో సంతృప్తిగా అనిపిస్తోందన్నారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ మేరకు స్పందించారు చీఫ్‌విప్ జీవీ. విద్యార్థులకు 3వేల కోట్లకుపైగా ఫీజులు ఎగ్గొట్టి పోయిన జగన్ రెడ్డి ఆ పేరుతో రాజకీయం పబ్బం గడుపుకోవాలని చూస్తుంటే.. మంత్రి లోకే ష్ విజ్ఞప్తి మేరకు 6న్నర లక్షలమంది పిల్లలకు మేలు చేసే రూ.788 కోట్లు విడుదలకు ఆమోదం తెలపడం అందరూ గమ నించాలన్నారు. చిన్న కాంట్రాక్టర్లు, రూ.10 లక్షల లోపు పెండింగ్ ఉన్న 26వేలమందికి బిల్లులు చెల్లించాలన్న నిర్ణయం సీఎం చంద్రబాబు మంచిమనసును తెలియజేస్తోం దన్నారు. దీనిద్వారా కూటమి ప్రభుత్వం కొత్తగా చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా ముందుకు తీసుకు వెళ్లడానికి అవకాశం లభిస్తుందన్నారు. అలానే ఆరోగ్య శ్రీ బకాయిలు కూడా చెల్లించడం ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించారని, నెట్‌వర్క్ ఆస్పత్రుల సమస్యల్ని కూడా సానుకూలంగా పరిశీలిస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జగన్ పోతూపోతూ రూ. పదిన్నర లక్షల కోట్ల అప్పులు నెత్తిన పెట్టి పోయినా ఒకవైపు సంక్షేమాన్ని రెట్టింపు చేసి అందించడం, మరోవైపు ఇలా వేల కోట్లు పెండింగ్ బకాయిలు చెల్లించడం చంద్రబాబుకు మాత్రమే సాధ్యమన్నారు.

## 13న మాచవరం ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద ముగ్గుల పోటీలు

మాచవరం, మేజర్ న్యూస్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మాచవరం చిట్టిప్రోలు అన్నపూర్ణమ్మ వాసవిఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలకు కళ్యాణ మండపం వద్ద సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు కళ్యాణ మండ పం అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహారావు తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో 90 నిమిషాలు మాత్రమే సమయం కేటాయిస్తారని ఎవరికీ కేటాయించిన బాక్సుల్లో ఒక హెల్పర్ తో మాత్రమే ఉండాలన్నారు ముగ్గులు వేసేందుకు సంబంధించిన రంగులు ముగ్గు పాల్గొని వారి తెచ్చుకోవాలన్నారు ఈ పోటీల్లో గెలుపొం దిన మహిళలకు మొదటి సైజు వాషింగ్ మిషన్ దాత హనుమాన్ ఫర్టిలైజర్స్ చిట్టిప్రోలు హనుమంతరావు రెండో ప్రైజు మిక్సర్ గ్రైండర్ సప్తగిరి ఫర్టిలైజర్ ఆరేటి వెంకటేశ్వర్లు మూడో ప్రైజ్ లక్ష్మీ వెంకట నరసింహ ఫర్టిలైజర్స్ చిట్టిప్రోలు ఆంజనేయులు బహుమతులను బహుకరిస్తున్నారు ముగ్గుల పోటీల్లో పాల్గొనవారు 12వ తేదీ సాయంత్రంలోగా తమ పేర్లను కళ్యాణ మండపం కమిటీ అందజేయాలన్నారు పోటీల్లో పాల్గొని మహిళలకు కన్సోలేషన్ బహుమతులు కూడా అందజేస్తామని కమిటీ తెలిపారు ఈ కార్యక్రమాలు ప్రధాన కార్యదర్శి కొత్త రాజేశ్వర రావు శ్రీనివాసరావు పట్టణ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు బచ్చు సురేష్ పట్టణ అధ్యక్షులు తెల్లకుల సైదారావు తదితరులు పాల్గొన్నారు.

## పురుషుల డ్వాక్రా సంఘాల ఏర్పాటుకు అర్హుల ఎంపిక..

### విజయలక్ష్మి, ప్రాజెక్టు డైరెక్టర్,మున్సిపల్ కమిషనర్ పి. శ్రీధర్

పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :

పురుషుల డ్వాక్రా సంఘాల ఏర్పాటుకు అర్హుల ఎంపిక ప్రక్రియ ప్రారంభించిన మెప్మా అధికారులు విజయలక్ష్మి ప్రాజెక్టు డైరెక్టర్ ,మున్సిపల్ కమిషనర్ పి శ్రీధర్ ఇప్పటి వరకు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోంది. ఈ సంఘాల ద్వారా ఎందరో మహిళలు స్వయంఉపాధి పొందుతూ కుటుంబానికి చేదోడు, వాదోడుగా ఉండటంతో పాటు సమాజానికి అవసరమైన అనేక రకాల వస్తువులు తయారు చేసి నలుగురికి ఉపాధి కల్పిస్తున్నారు. అయితే కూటమి ప్రభుత్వం పురుషులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు, స్వయం ఉపాధి పొందేందుకు గ్రూపులు ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేయనుంది. ఇందుకు ఇప్పటికే ఆయా రంగాల్లో పని చేస్తున్న వారిని గ్రూపులుగా చేసేందుకు ఆర్‌పీలు ఇంటింటికి వెళ్లి అర్హులను ఎంపిక చేస్తున్నారు.అన్ని రంగాల వారు అర్హులే. గ్రూపుల్లో సభ్యులుగా చేరేందుకు అన్ని రంగాల వారు అర్హులేనని అధికారులు చెబుతున్నారు. పారిశుద్ధ్య కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, దివ్యాంగులు, జీగ్ వర్కర్స్ (జొమోటా, స్విగ్గి వంటి వాటిల్లో పని చేసేవారు), రవాణా కార్మికులు(రిక్షా, బల్లబండ్లు)లతో పాటు కేరీటేకర్, ఏసీ, వాషింగ్‌మిషన్, ఫ్రిజ్, ఎలక్ట్రిషియన్, ప్లంబర్, కార్పెంటర్లు, బ్యూటీషియన్స్ (సర్వీస్ ప్రొవైడర్స్)గా గుర్తించి వారిని సంఘాలుగా ఏర్పాటు చేస్తారు. వారు చేసే వృత్తిలో నైపుణ్యం పెంచేందుకు కావాల్సిన సహాయ, సహకారాలు అందిస్తారు. ఏసీ, వాషింగ్‌మిషన్, ఫ్రిజ్, ఎలక్ట్రిషియన్, ప్లంబర్, కార్పెంటర్లు, బ్యూటీషియన్స్ (సర్వీస్ ప్రొవైడర్స్) గుర్తించి వారికి శిక్షణ ఇప్పించి రుణాలు మంజూరు చేసి ఉపాధి కల్పిస్తారు. ఇందుకు ఆర్‌పీలు అర్హులను గుర్తించి సంఘాలు ఏర్పాటు చేసి వారికి రుణాలు మంజూరు చేస్తారని అధికారులు చెబుతున్నారు.పురుషలకు స్వయం ఉపాధి లక్ష్యం.పురుషులకు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి వారు స్వయంఉపాధి పొందేందుకు సహకారాలు మెప్మా ఆధ్వర్యంలో అందిస్తాం. ఒక్కొక్క గ్రూపునకు 5 నుంచి 10 మంది సభ్యులు ఉంటారు. వారికి తొలి విడతగా రూ.10 వేలు రుణం మంజూరు చేస్తాం. అది సకాలంలో తిరిగి చెల్లిస్తే వచ్చే సంవత్సరం అదనంగా మంజూరు చేస్తాం. అంతేకాక గ్రూపు సభ్యుల వృత్తికి తగినట్లుగా రుణాలు మంజూరు చేస్తాం. గ్రూపులుగా ఏర్పాటై స్వయంఉపాధి పొందాలనుకునేవారు జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్యాలయాల్లో మెప్మా సిబ్బందిని కలిసి గ్రూపులు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

## మండలంలో పశువుల షెడ్లు ప్రారంభం

### - ఎంపీడీవో వెంగళరావు




మాచవరం, మేజర్ న్యూస్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో పలు గ్రామాల్లో మినీ గోకులాల నిర్మాణం చేపట్టామని ఎంపీడీవో వెంగళరావు అన్నారు.మాచవరం మండలంలోని కొత్తపాలెం,తురకపాలెం, మాచవరం ,గంగిరెడ్డిపాలెం, చెన్నాయపాలెం ,శ్రీ రుక్మిణి పురం ,సింగరాయపాలెం తండా గ్రామాల్లో ఈ నూతన మినీ గోకులం షెడ్ లను ప్రారంభించామన్నారు ఈ సందర్భంగా కొత్తపాలెం సర్పంచ్ యామని రామారావు మాట్లాడుతూ కొత్తపాలెంలో మూడు మినీ గోకులాలను గ్రామానికి చెందిన గుదే సత్యనారాయణ, జమ్మి గుంపుల వెంకటేశ్వర్లు, బొల్ల రమణయ్య నిర్మించుకున్న ఈ మినీ గోకులాలను లాంఛనంగా ప్రారంభించారు. టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో మినీ గోకు లా ల ను అధికారులు ప్రజాప్రతినిధులు ప్రారంభించారన్నారు.. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ జె వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ జమ్మి గుంపుల వెంకటేశ్వర్లు జమ్మిగొంపల సైదయ్య గంగిరెడ్డిపాలెం యువ నాయకులు యా రాశినరేంద్ర, రాంబాబు ఉపాధి హామీ సిబ్బంది ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్‌లో పల్లెవించిన సంక్రాంతి

- సంక్రాంతి అంటే రైతుల పండుగ
- విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య
- విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో వైభవంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు
- సంప్రదాయ వస్త్రాల్లో మెరిసిన విద్యార్థులు





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సంక్రాంతి విశిష్టతను తెలిపే రంగురంగుల రంగవల్లులు, హరిదాసు సంకీర్తనలు, కోలాటాలతో తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య విద్యార్థులతో మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే రైతుల పండుగని తెలిపారు. మన పండుగల్లోని విశిష్టతను, శాస్త్రీయతను విద్యార్థులు గుర్తించాలని సూచించారు. ఈ సమయంలో రైతు లోకం పంట చేతికొచ్చిన ఆనందంలో ఉంటుందని చెప్పారు. సంక్రాంతి పర్వదినాల్లో పల్లెటూళ్లు ఎంతో అందంగా, ఆహ్లాదంగా ఉంటాయని చెప్పారు. రకరకాల జానపద వినోద కళాకారులు, పగటివేషధారులు ఈ పండుగ సమయంలో పల్లెల్లో వినోదాన్ని పంచుతారని తెలిపారు. ఎడ్ల పందేలు, కోడి పందేలు, రంగవల్లులు, గొబ్బెమ్మలు.. ఇలా సంక్రాంతి అంటేనే సరదాల పండుగ అని చెప్పారు. తమ విద్యాసంస్థల్లో ఏటా అన్ని పండుగలను వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలపై గౌరవం పెంచాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పాత పద్ధతులను గుడ్డిగా అనుసరించకుండా సొంత దారులు వెతకాలని విద్యార్థులకు సూచించారు.

**కళకళలాడిన యూనివర్సిటీ ప్రాంగణం**

సంక్రాంతి సంబరాలతో విశ్వవిద్యాలయ ప్రాంగణం కొత్త కళను సంతరించుకుంది. విద్యార్థులు గోమాతను పూజించారు. పొంగళ్లు పొంగించారు. చిన్నారులకు భోగి పళ్లు పోశారు. చెరుకుగడలు అల్లారు. రంగురంగుల ముగ్గులు వేశారు. భోగి మంటలు వేశారు. సంక్రాంతి పాటలు పాడారు. సంక్రాంతి విశిష్టతను తెలిపేలా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమ నృత్యాలు ఆకట్టుకున్నాయి. బొమ్మల కొలువులు ఏర్పాటుచేశారు. హరిదాసు సంకీర్తనలు వినిపించాడు. పిండి వంటలు వండారు. డోలు, సన్నాయిలతో వినోద బృందం కనువిందు చేసింది. గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. రథం ముగ్గులు ఆకర్షించాయి. గాలిపటాలు, బెలూన్లు ఎగురవేశారు. ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ లారా విద్యార్థినికి అమెజాన్‌లో రూ.40 లక్షల ఉద్యోగం



**గుంటూరు, మేజర్ న్యూస్**

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన సీఎస్ఈ విద్యార్థిని బయ్యన రేణు అక్షయకు అమెజాన్ కంపెనీలో రూ.40 లక్షల వార్షిక వేతనంతో కూడిన ఉద్యోగం వచ్చిందని విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్ర కుమార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని బయ్యన రేణు అక్షయ తల్లిదండ్రులైన డాక్టర్ బీ.రాజీవ్ – బీ.పద్మలను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సాధారణ విద్యార్థినిగా విజ్ఞాన్స్ లారాలో అడ్మిషన్ సాధించి నేడు అమెజాన్‌లో రూ.40 లక్షల వార్షిక వేతనంతో కూడిన ఉద్యోగానికి ఎంపికవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎందుకంటే ఐటీ రంగంలో మాంద్యం ముంచుకొస్తున్న తరుణంలో ప్రస్తుతం ఐటీ కంపెనీలు ఉద్యోగ నియామ కాలు చేపట్టే పరిస్థితులు లేవన్నారు. అటువంటి పరిస్థితుల్లో కూడా తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో సత్తాచాటారని పేర్కొన్నారు. తమ విద్యార్థు లకు కోర్ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించే విధంగా శిక్షణ ఇవ్వటం వలనే సాధ్యమయ్యిందన్నారు. తమ కళాశాలలో చదివే విద్యార్థులకు డిగ్రీ పట్టాతో పాటు, కళాశాలలో ఉన్నప్పుడే ఉద్యోగం వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం వల్లే విద్యార్థులు వివిధ బహుళజాతి సంస్థలకు ఎంపికై సత్తాచాటుతున్నారని పేర్కొన్నారు. తమ కళాశాలలో మొదటి సంవత్సరం నుంచి ఇంజినీరింగ్ విద్యతో పాటు ప్రత్యేక తరగతులు, మేము అవలంభించే కౌన్సిలింగ్ సిస్టం విధానం, ప్రత్యేక ట్రైనింగ్ క్లాస్‌లే కారణమని పేర్కొన్నారు. విద్యార్థులను బలవంతంగా, బాధతో చదివించడం కాకుండా.... విద్యార్థులే స్వతహాగా చదువుకునే విధంగా ప్రోత్సాహించటం, ఆలోచన కలిగించటం, జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలనే అభిరుచిని కలగజేస్తామన్నారు.

ప్రతి కంపెనీకి కావలసిన నైపుణ్యాలను దృష్టిలో పెట్టుకుని... వాటికి అనుగుణంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. అనంతరం అమెజాన్‌లో రూ.40 లక్షల ఉద్యోగం సాధించిన విద్యార్థిని బయ్యన రేణు అక్షయను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్ర కుమార్, ఉపాధి కల్పనాధికారులు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొని అభినందించారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777



నేటి దినపత్రిక సూర్య పాత్రికేయ బృందం

సూర్య
www.suryaa.com

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

జి.శ్రీనివాసరావు
గుంటూరు జిల్లా ఇన్‌చార్జి
సెల్ : 9959426987

ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)
స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.
సెల్ : 8897455466

జి.హిరణ్మాయి (కన్నల్)
నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి
జిల్లా క్రైమ్ రిపోర్టర్

శేషగిరి రాజు — సెల్ : 8341108201
వై.ఏసుబాబు — గురజాల ఆర్సీ ఇన్‌చార్జి — సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు — సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి — సెల్ : 9866216951
దివ్వెల రంగారావు — మెడికల్ రిపోర్టర్, గుంటూరు — సెల్ : 9490544635
యం.కృష్ణ — మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి — సెల్ : 9393309149
పి.రవికుమార్ — తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి — సెల్ : 99063 38200
డి. చైతన్య — సెల్ : 9381968453
పి.లూథర్ — సెల్ : 7799382078
జి.ఏలియా — సెల్ : 9392231959
బి.సాంబశివరావు — సెల్ : 9949382676
రమేష్ — సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు — సెల్ : 9948175840
కె.నాగరాజు — రిపోర్టర్, గుంటూరు — సెల్ : 7799881000
డి.రమేష్ — సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ — సెల్ : 9866174953
ఎస్.కె. రఫూఫ్ — సెల్ : 7989434737
వి.వెంకటరెడ్డి — సెల్ : 8019199991
బి.గురవయ్య — సెల్ : 9908340126
వి.లక్ష్మీనారాయణ — సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు — సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ — సెల్ : 9912818723
పి.మణికంఠ — సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ — సెల్ : 9989124898
పి.అమర్ — సెల్ : 9985646999
ఎం.కోటేశ్వరరావు — సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు — సెల్ : 8309237441
రమేష్ — సెల్ : 9493148828
రాజ్‌కుమార్ — సెల్ : 9160218268
షేక్ నాగూర్ — సెల్ : 98489 26300